ప్రజాశక్తి
ఆదివారం 2 ఫిబ్రవరి 2025 8 పేజీలు



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సిపిఎం సమరోత్సాహం

- 27వ రాష్ట్ర మహాసభ ఘనంగా ప్రారంభం
- పి. మధు పతాకావిష్కరణ
- సభలు ప్రారంభించిన ఎంఎ బేబి
- జాతాలకు సాధర స్వాగతం
- నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం.. ఉత్తేజం..

.ప్రజా ఉద్యమాలు పుట్టినిల్లు...కమ్యూనిస్టుల విప్లవ యోధులకు పోరుగడ్డ...పుచ్చపల్లి సుందరయ్య..జక్కా వెంకయ్య ఉద్యమ స్ఫూర్తితో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు సమరోత్సహంతో ఘనంగా ప్రార:భమయ్యాయి...మూడ్రోజులపాటు సీతారాం ఏచూరి నగర్ (అనిల్ గార్డె న్)లో మూడు రోజులు జరిగే సభలు శనివారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి... సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రచారం నిర్వహించి ఇక్కడకు చేరుకున్న ఐదు జాతాలను ఆపార్టీ నాయకులకు అందజేశారు.. అమర వీరుల స్థూపం వద్ద అరుణాంజలి ఘటించారు... "సాధిస్తాం..సాధిసాం అమర వీరుల ఆశయాలను... అజేయం..అజేయం సోషలిజం అజేయం..." నినాదాలతో మహాసభల ప్రాంగణం మారుమోగింది. విప్లవకారుల గీతాలు,, ఎర్ర బెలూన్లు. కాగితాల జల్లులతో ఆ ప్రాంత మంతా ఎరుపెక్కింది... మహా సభలను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి ప్రారం భించారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఐదు వందల మంది మహా సభలకు ప్రతినిధులుగా హాజరయ్యారు.

సిపిఎం మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతినిధుల రెడ్ షెల్యూట్

ప్రారంభోభన్యాసం చేస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ. బేబి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం సూర్యోదయంకు ముందే ఎర్రబారింది...సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా నగరమంతా ఎర్రపూలవనంగా మారిపోయింది. తోరణాలు, ఫ్లెక్సీలు, జెండాలు, హోర్డింగ్‌లు ఇదంతా ఒకటైతే ప్రతినిధుల సభ జరిగే సీతారం ఏచూరి నగర్ (అనిల్ గార్డెన్) వద్ద ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. సిపిఎం నాయకులు, కార్యకర్తలతో ఈ ప్రాంతమంతా సందడి నెలకొంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి. వి. శ్రీనివాసరావుతోపాటు అగ్రనేతలు చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు మహాసభ ప్రాంగణంలో అమరవీరుల స్థూపం వద్దకు ప్రతినిధులు చేరుకున్నారు... ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలతో ఉత్సాహం ఏర్పడింది. రాష్ట్ర నలుమూల నుంచి జిల్లాలు కొండలు, కోనలు. పొలాలు, పరి శ్రమలు, తిరుగుతూ ప్రజలను చైతన్య పరిచి వచ్చిన ఐదు జాతాలకు ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. రెండు వైపుల చేరి రెడ్‌సెల్యూట్ చేశారు. ఉత్సాహం,..ఉద్వేగం.తో జాతాలను నాయకులకు అందజేశారు. సీనియర్ నాయకులు, పి. మధు మహాసభల సందర్భంగా సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు.. ఈ క్షణం ఒక్కసారి సభ ప్రాగణం నినాదాలతో మారుమోగింది. ఎర్ర బెలూన్లను ఆకాశం వైపు వదిలారు. ఎరుపు కాగితాలను మోటర్లు ద్వార జల్లులు ఒక్కసారిగా అక్కడంతా ఎరుపెక్కింది.. అమరవీరుల స్థూపం వద్ద నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన ఉద్యమ సహచరులను చూసి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు.

జాతాలకు ఘన స్వాగతం..!

రాష్ట్ర నలుమూలల నుంచి సిపిఎం మహాసభల సందర్భంగా సాగిన జాతాలు శు క్రవారం రాత్రికి నగరం చేరుకున్నాయి. ఉదయం మహాసభల ప్రాంగణానికి తీసు కొచ్చారు. తొలుత విశాఖ పట్నం ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం సాగిన జాతా జ్యోతిని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి అందుకున్నారు.. పోలవరం నిర్వాసితుల సమస్యలపై అక్కడ నుంచి వచ్చిన జాతాను పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులకు అందజేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ తాడేపల్లి నుంచి వచ్చిన జాతా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్‌కు అందజేశారు. కడవలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జమ్మలమడుగు నుంచి వచ్చిన జాతాను కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ అందుకున్నారు.



ఇది పోరాటాల నేల - ఎంఎ బేబి

తెలుగు నేల ప్రధానంగా సింహపురి పోరాటాలకు పెట్టింది పేరని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి అన్నారు. మహాసభల సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఆంధ్రలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం దేశంలోని పోరాట శక్తులకు ఎంతో ఉత్సాహం, ఊపు ఇచ్చిందన్నారు. దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరీయులేనన్నారు. బసవపున్నయ్య, మల్లు స్వరాజ్యం, వంటి ఎందరో సిపిఎం ను ముందుకు తీసుకుకోవడంలో కృషిచేశారన్నారు. మహాసభల ఆహ్వాన సంఘం 2లో

పతాకావిష్కరణ చేస్తున్న సిపిఎం సీనియర్ నేత పి మధు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఇందులో అంకెల గారడీ, చిలకపలుకులు మాత్రమే ఉన్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రైల్వే బడ్జెట్‌లో జిల్లాకు ఏమీ కనిపించలేదు. నడికుడి- శ్రీకాళహస్తి, ఊసేలేదు. కృష్ణపట్నం-ఒబులా పురంకు ప్యాసింజర్ రైలు బండి ఎక్కడా కనిపించలేదు. వేతన జీవులకు 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు. 38 రకాల మందులపై ధరలు తగ్గించడం కాస్త ఉపశమనం కలిగించింది. బడ్జెట్ సామాన్యులకు కంటి తుడుపుగా ,బడాబాబులకు అనుకూలంగా ఉన్నట్లు కనిపించింది.

సీతమ్మ చిలక పలుకులు..!

- రైల్వే బడ్జెట్‌లో జిల్లాకు ఏముంది..
- వేతన జీవులకు కాస్త ఊరట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశపరిచింది. కిసాన్‌కార్డుదారులకు మూడు లక్షల నుంచి రూ.5 లక్షలకు రుణ పరపతి పెంచారు. ఇది జిల్లా రైతాంగానికి కాస్త ఉపయోగం. జిల్లా వ్యాపితంగా సుమారు లక్ష నుంచి 1.26 లక్షల మంది రైతులకు ఉపయోగపడే అవకాశం ఉంది. అత్యవరసర వ్యాధుగ్రస్తులకు మందులపై 20 శాతం ధరలు తగ్గించారు. వైద్య రంగంలో 38 రకాల మందులపై ధరలు తగ్గించారు. ఇది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కాస్త ఉపశమనంగా చెప్పొచ్చు.. నెల్లూరు జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు జరగలేదు. 2లో

అభివద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎంఎల్‌ఎకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేద పండితులు తీర్థప్ర సాదాలు అందజేశారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. అక్కడ జరుగు తున్న పలు అభివద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ ఇఒ సాగర్ బాబు మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు కాకుమాని హర్ష, వడ్డెళ్ళ రవిచంద్ర, కామినేని అశోక్ ఉన్నారు.

మాలకొండలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

గ్రూప్ చర్చల్లో నెల్లూరు జిల్లా ప్రతినిధులు

సిపిఎం సమరోత్సాహం

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. ప్రారంభ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పి. మధు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, . ఎస్. పుణ్యవతి, పార్టీ కేంద్ర పరిశీలకులు అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, డి. రమాదేవి, తులసీదాస్, ఉమా మహేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, మూలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ చిలక పలుకులు..!

మొదటి పేజీ తరువాయి

ఎన్నో ఏళ్లుగా నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ ఇప్పటికీ ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ప్రత్యేకంగా నిదులు ఏమీ కనిపించలేదు. కృష్ణపట్నం పోర్టు నుంచి ఓబులాపురం వరకు గతంలో భారీ బడ్జెట్‌తో నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ప్యాసింజర్ రైలు నడుపుతామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు దాని గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. నెల్లూరు, కడపతోపాటు రాయలసీమ జిల్లాల ప్రజలు వీటి గురించి ఆలోచిస్తున్నారు.

కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి- కందుకూరు

పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ కె అనూషని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలకు అవసరమైన డ్రెయినేజీ సమస్య గురించి వివరించారు. కళాశాల మేగజైన్, క్యాలెండర్‌ను కె అనూషకి అందజేశారు. కళాశాల గ్రౌండ్లో డ్రైనేజీ సమస్య గురించి తెలిపిన వెంటనే సహదయంతో స్పందించి వెంటనే సమస్యను పరిష్కారం చేయించినందుకు కమిషనర్‌కి ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అధ్యాపక, అధ్యాపకేతర బందం విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : విద్యుత్ షాక్ తగిలి విద్యార్థికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన లింగసముద్రంలో చోటుచేసుకుంది. లింగసముద్రం ఎస్సీ బాలుర గహంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి స్కూల్ ముగించుకొని తిరిగి వసతి గృహానికి వచ్చే సమయంలో చింతకాయల కోసం చింత చెట్టు ఎక్కాడు.ఆ సమయంలో చెట్టు పైన ఉన్న విద్యుత్ తీగ తగిలి షాక్ రావడంతో విద్యార్థి చెట్టు పైనుండి కిందపడ్డాడు. గాయాలైన విద్యార్థిని చికిత్స కోసం 108 వాహనంలో కందుకూరు తరలించారు.

మార్కెట్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో ఖాళీగా ఉన్న మటన్ మార్కెట్‌ను దుకాణాలతో నింపి ప్రారంభించడానికి ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు ప్రయత్నాలు ప్రారంభించారు. పెద్దపెద్ద సిటీలతో పోటీపడే విధంగా చేపల మార్కెట్ ను అధునాతన సౌకర్యాలతో మానుగుట మహీధర్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించారు. చేపల మార్కెట్ పక్కనే మటన్ చికెన్ దుకాణాలను ఏర్పాటు చేయాలనే ఉద్ధేశ్యంతో సుమారు రూ. 50 లక్షల వ్యయంతో మటన్ మార్కెట్ గదులు నిర్మించారు. పట్టణంలో ఉన్న చికెను, మటన్ దుకాణాలను నూతనంగా నిర్మించిన మటన్ మార్కెట్లోకి తరలించాలని ప్రయత్నాలు చేశారు. రూ. 50 లక్షలతో మటన్ మార్కెట్ కు శంకుస్థాపన చేసినప్పటికీ టెండర్ పాడిన కాంట్రాక్టర్ సంవత్సరంలో తరబడి మటన్ మార్కెట్ ను నిర్మించలేదు. పనులు ఆగిపోయిన మటన్ మార్కెట్‌ను మున్సిపల్ అధికారులు ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేయించారు. రూములకు రంగులు అద్దారు. మున్సిపల్ అధికారుల నిర్మించిన మటన్ మార్కెట్ గదులు. మటన్

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్‌ఎ ఇంటూరి

,చికెన్ కోసి అమ్ముకోవడానికి అనుకూలంగా లేవనే ఉద్దేశంతో ఎవరు కూడా ఆ రూముల్లోకి వెళ్లలేదు. అప్పట్లో మున్సిపల్ అధికారుల పట్టణంలోని మటన్ ,చికెన్ దుకాణాలను కొత్తగా నిర్మించిన మార్కెట్లోకి తరలించడానికి శతవిధాల ప్రయత్నించినా ఆ రూములు తమకు అనుకూలంగా లేవని ససేమిరా అన్నారు. దీంతో మార్కెట్ గదుల ఖాళీగా ఉండిపోయాయి. ప్రస్తుతం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మటన్ మార్కెట్లోకి పట్టణంలోని దుకాణానాల యజమానులను పంపించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు మటన్ మార్కెట్ గదులను స్వయంగా పరిశీలించారు. చికెను మటన్ దుకాణాలను ఇక్కడికి తరలిస్తే ఎలా ఉంటుందని కొందరు వ్యక్తులను అడిగారు. వారిలో కొందరు అక్కడ నిర్మించిన గదులు సౌకర్యవంతంగా లేకపోవడం వల్ల ఎవరు పోవట్లేదు తెలిపారు మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా దుర్వాస న వెదజల్లుతూ కొనుగోలుదారులకు అసౌకర్యంగా ఉంది. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని కోరుతున్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో 5వ వార్డు బందావనం కాలనీకి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు దాసరి మాలకొండయ్య, గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీ అగ్రహారం నుంచి పులి మహేంద్ర, పులి నారాయణ ,పులి మన్మధరావు, పులి హరిచంద్ర ప్రసాద్, పులి మనో, పులి మాలకొండయ్య, గంధం మాలకొండయ్య, కొండారెడ్డి పాలెం గ్రామానికి చెందిన హరికష్ణ కుటుంబాల వారు వైసిపికి రాజీనామా చేశారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో వారు శనివారం టిడిపిలో చేరారు. ఎంఎల్‌ఎ ఇంటూరి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సుమిచిత స్థానం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో

రాష్ట్ర అభివద్ధి కోసం చంద్రబాబు కషి చేస్తున్నారని, నియోజకవర్గం లో ఇంటూరి నాగేశ్వరరావు అభివద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి అభివద్ధిలో పాలుపంచుకునేందుకు తామంతా పార్టీలో చేరినట్లు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, చనమాల శ్రీధర్ ,పులి నాగరాజు, శ్యామ్, శీను, ఏపూరి కష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర పాల్గొన్నారు.

'రవ్వా'కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ గా రవ్వా శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా తాను చేస్తున్నటువంటి సోషల్ సర్వీస్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివద్ధికి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను, పేద వారికి చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

తాగునీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు

రానున్న వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ డి.మరియన్న సూచించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ఇన్ చీఫ్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, తాగునీటి పైప్ లైన్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి సరఫరాకు సంబంధించిన వాటిని పరిశీలించి అవసరమైనచోట్ల మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి అన్నిచోట్ల ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని, అవసరమైనచోట్ల సిసి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమత్ పథకం అమలు తీరును అందరూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ సర్కిల్



మాట్లాడుతున్న అధికారులు

నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.మోహన్, నాలుగు జిల్లాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో నాలుగు విద్యాసంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని సంతపేట ఆదర్శ ఉన్నతపాఠశాలను మున్సిపల్ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఆలోచనల మేరకు రాష్ట్రంలో కార్పొరేట్ తరహా విద్యను పేదలకు అందించేందుకు కార్పొరేట్‌కు ధీటుగా నాలుగు విద్యాసంస్థలను నెలకొల్పనున్నట్లు చెప్పారు. ఇందులో నెల్లూరు విఆర్ హైస్కూల్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క విద్యాసంస్థలో సుమారు 2వేల వరకు విద్యార్థులకు విద్యాబోధన చేసేలా ప్రణాళిక రూపొందించామని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు అత్యా ధునిక సౌకర్యాలు, యూనిఫాం, బుక్స్ ఉచితంగా అందించేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన చేస్తామ న్నారు. అలాగే రు.2 కోట్లతో నగరంలోని మున్సిపల్ హైస్కూళ్లలో జిమ్, ఆట వస్తువులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మంత్రి వెంట సంతపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యా యులు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు తదితరులు ఉన్నారు.

విద్యారంగానికి నిధులు పెంచాలి

యుటిఎఫ్

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రభుత్వ విద్యా రంగం అభివద్ధి కావాలంటే జిడిపి లో 6శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పిందని,అయితే బడ్జెట్లో విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించిన పరిస్థితి లేదని యుటిఎఫ్ నాయకులు చలపతి విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయదలచుకున్న జాతీయ విద్యా విధానం విజయవంతంగా అమలు కావాలంటే విద్యకు జిడిపిలో ఆరు శాతం బడ్జెట్ కేటాయించాల్సిన అవసరముందన్నారు. వేతన జీవులకు ఇన్కమ్ టాక్స్ డిడక్షన్ పెంపుదల కూడా అంకెల గారడీగా ఉంది తప్ప ఎలాంటి ఉపయోగం లేదు. ప్రస్తుతం రెండున్నర లక్ష వరకు ఎలాంటి పనులు లేని దానిని 4 లక్షలకు

మాత్రమే పెంచటం జరిగింది.12లక్షల కంటే ఎక్కువ ఆదాయం కలిగిన వారికి కొంత ఊరట కలిగించే విధంగా ఉన్నా, మధ్యతరగతి ప్రజానీకానికి ఎలాంటి ఉపయోగం లేదు. శాస్త్ర సాంకేతిక రంగాలకు నిధులు కేటాయింపు కూడా తగినంతగా లేవు. మొత్తంగా ప్రభుత్వ విద్యా రంగం ప్రైవేటీకరణకు, వేతన జీవులను నిరాశపరిచే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు

పింఛను అందజేస్తున్న ఎంపిడిఒ

95 శాతం పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన కోవూరు మండలం పడుగు పాడు పంచాయతీలో జరుగుతున్న పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం కాసేపు నెట్ రాక మొరాయించిందని, అనంతరం సచి వాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు శరవేగంగా పింఛన్ల పంపిణీ చేపట్టి 95 శాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మిగిలిన వారికి సోమవారం పూర్తిస్థాయిలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సచివాలయ ఉద్యోగులకు సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

5న ఫీజు పోరుకు హాజరు కండి

ప్రజాశక్తి-కావలి

ఈ నెల 5 వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో జరుగుతున్న వై ఆ పార్టీ ఫీజు పోరు కార్యక్రమానికి వైసీపీ నాయకులంతా తప్పనిసరిగా హాజరు కావాలని మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అయన నివాసంలో ఫీజుపోరు కార్యక్రమం వాల్‌పోస్టర్లను వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "ఇది కూటమి ప్రభుత్వం కాదుకోతల ప్రభుత్వమన్నారు.కావలిలో పరిపాలన "పిచ్చోడి చేతిలో రాయిలా ఉంద"ని అన్నారు.అదే విధంగా రాష్ట్రంలో పాలన అలాగే కొనసాగుతుందని విమర్శిం చారు. పేద విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ విషయంలో అధికార పార్టీ అడ్డగోలుగా వ్యవహరిస్తుందన్నారు. అధికారం వచ్చి, ఆర్నెల్లు దాటినా రాష్ట్రం అంధకారంలోనే ఉంది తప్ప, అభివృద్ధికి నోచు కున్న పాపం లేదన్నారు.అధికారం రాకముందు ఒకమాట,, వచ్చాక ఒక మాట చెప్పడం చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ ఉండేదేనన్నారు., మాట తప్పడం కూడా చంద్రబాబు నాయుడికి వెన్నతో పెట్టిన విద్య అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరు పెట్టడం మేము కూడా హర్షిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వ హయాంలో శాంక్షన్ చేసినవే తప్ప, మీ ప్రభుత్వం చేసిన పనులు ఒక్కటి కూడా లేవని వ్యాఖ్యానిం చారు.ఎంత సేపు డబ్బా కొట్టుకోవడమే మీ అభివృద్ధి అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I.SHAIK KHAJA MOHADDIN, S/O SHAIK RAHMTHULLA, R/O Santhi Nagar, Buchireddy Palem P.o. Nellore Dist, Andhra Pradesh.524305, hereby Stated that my name was mentioned as in Passport bearing (No: F 6635328) SK KHAJA MOIDEEN S/O SK REHUMUTHULA, Where as In My Aadhar Card bearing (No: 819060466618) my name Was mentioned as SK KHAJA MOHADDIN, S/O SK RAHMTHULLA.I declare That both names belong to me, one and Same Person. This is for kind Information for all Concerned.

పోటీకి మేము సిద్ధం:వైసిపి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

" రసవత్తరంగా బుచ్చి వైస్ చైర్మన్‌ల ఎన్నిక" బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఎన్నికకు తమ అభ్యర్థులను పోటీకి దింపుతున్నట్లు ఆ పార్టీ ప్రకటించడంతో ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఏర్పడిన తరువాత 2021 లో జరిగిన ఎన్నికలలో 20 కౌన్సిల్ స్థానాలకు గాను 18 స్థానాలను వైసిపి కైవసం చేసుకోగా 2 స్థానాలను తెదేపా గెలుపొం దింది. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెదేపా అధికారంలోకి వచ్చింది. దీంతో వైసిపికి చెందిన చైర్మన్ తో పాటు 9 మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి తెదేపాలోకి మారారు. దీంతో టిడిపి బలం 11 కౌన్సిల్ స్థానాలకు చేరుకుంది. గతంలో వైస్ చైర్మన్ లగా కొనసాగిన 5,19 వార్డుల కౌన్సిలర్లు రెండున్నర సంవత్సరం పదవీకాలం పూర్తవడంతో మరో ఇద్దరి కౌన్సిలర్లకు వైస్ చైర్మన్లుగా ఎన్నుకునేందుకు అవకాశం కల్పిస్తూ రాజీనామా చేయడం జరిగింది. ఈలోగా సార్వత్రిక ఎన్నికలు రావడం వాయిదా పడ్డ వైస్ చైర్మన్ ల ఎన్నికలు ప్రస్తుతం జరగనున్నాయి. ఈ

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రక్రియ మొదలైన నాటినుండి ఇద్దరు కౌన్సిలర్లు తెదేపా తీర్థం పుచ్చుకోగా మరో ఇద్దరు కౌన్సిలర్లు టిడిపి పార్టీలో చేరేందుకు మార్గాలు వెతుకుతున్నారని సమాచారం. దీంతో తెదేపా బలం 2 నుంచి, 14 స్థానాల వరకు చేరుకుంది. అయితే వైస్ చైర్మన్ ల పదవికి తెదేపా లో గెలుపొందిన ఇద్దరిలో ఒకరికి వైసీపీ నుంచి గెలిచి ప్రస్తుతం తెదేపాలో కొనసాగుతున్న ఒక కౌన్సిలర్ కి వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ ఎన్నిక లాంచన ప్రాయమేనని అభ్యర్థుల వడపోతకు శాసన సభ్యురాలు ప్రశాంతి రెడ్డి స్థానిక కౌన్సిలర్ల అందరితో సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. ఇంతలో ప్రతిపక్షం వైసీపీ పార్టీ మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తో కలిసి శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డితో సంప్రదింపులు జరిపారు. అనంతరం తాము పోటీలో ఉన్నట్లు తెలపడంతోపాటు విప్ సైతం జారీ చేస్తున్నట్లు ప్రకటించడంతో తేదాపా లో చేరిన వైసిపి కొంతమంది కౌన్సిలర్లు విప్ ధిక్కరించడం పట్ల ఆలోచన లో పడ్డట్లు తెలిసింది.

చంద్రబాబు పాలనలో ఎపికి పూర్వవైభవం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసీపీ ప్రభుత్వ అసమర్ధ పాలనలో అస్తవ్యస్తంగా మారిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు పాలనలో పూర్వవైభవాన్ని సం తరించుకుంటోందని సర్వేపల్లి ని యోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని సౌత్ ఆము లూరు గ్రామంలో ఆయన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. వైసీపీ పాలనలో రాష్టంలో అప్పుల పరపతి(ఎఫ్. ఆ ర్.బీ.ఎం) జీరోకి చేరిందని చంద్ర మోహన్ రెడ్డి విమర్శించారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం హర్షదాయకం అన్నారు. ఆంధ్రప్రదేశ్ కోడలు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ని ర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ భేష్ గా ఉందని కొనియాడారు. ముఖ్యం గా వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామ మని సోమిరెడ్డి తెలిపారు. అలాగే గ్రామీణ అభివ ద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటా యించడాన్ని స్వాగతిస్తున్నామన్నా రు. ప్రధానంగా వ్యవసాయ అను బంధ రంగాలకు భారీగా నిధులు కే టాయించడం సంతోషంగా ఉందని చంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పో లవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము త న ప్రసంగంలో ప్రస్తావించారని సోమి రెడ్డి తెలిపారు. దేశ బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్ ను మ నస్ఫూర్తిగా అభినందిస్తున్నామని చంద్రమోహన్ రెడ్డి అన్నారు. దీనికి ముందు సోమిరెడ్డి సీసీ రోడ్డును ప్రా రంభించారు. లబ్ధిదారులకు పెన్షన్ల ను అందజేశారు. అభివద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు వచ్చిన సోమిరెడ్డికి స్థానిక టీడీపీ నాయకు లు, కార్యకర్తలు ఘన స్వాగతం ప లికారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మద్దిన గోపాలయ్య నాయు డు, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, పీఏసిఎస్ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి), టీడీ పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ధాన్యం కొనుగోలుకు కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు

ప్రస్తుతం రానున్న ఖరీఫ్ సీజన్లకు గానూ మండల స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి చైర్మన్‌గా తహశీల్దార్ ఉంటారన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా మండల అభివృద్ధి అధికారి, మండల

మాట్లాడుతున్న తహశీల్దార్

వ్యవసాయాధికారి, వ్యవసాయం తెలిసిన రైతు, ఒక రైస్ మిల్ యజమాని సభ్యులుగా ఉంటారన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి చైర్మన్‌గా ఉంటారని, సభ్యులుగా గ్రామ వ్యవసాయ సహాయకులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఒక ఆదర్శ రైతు, ఒక రైస్ మిల్ యజమాని సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామస్థాయిలో గానీ, మండల స్థాయిలో గానీ రైతులకు ఎవరైనా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. నెంబర్ 1 ధాన్యానికి క్వింటాకు 2320, మరో రకం ధాన్యానికి 2300 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధాన్యం కొనుగోళ్లు యథా

నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

నిరుద్యోగ యువతీ, యువకులు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ప్రస్తుతం సమాజంలో వస్తున్న నూతన సాంకేతికతను అవగాహన చేసుకుని జీవితాన్ని అభివృద్ధి వైపు బాటలు వేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లో ఉన్న వైకెఆర్అండ్కె డిగ్రీ కళాశాలలో శనివారం గత నెలలో నిర్వహించిన బిజినెస్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు వారి వారి నైపుణ్యానికి అనుగుణంగా బ్యాంకులతో సంబంధించి వారిచ్చిన సూచనలతో మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

బడ్జెట్‌లో చేనేతకు ద్రోహం

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో వ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తి అని చెబుతున్న టువంటి పాలకవర్గాలు 45 లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ పేర్కొన్నారు. చేనేత కార్మికులు ఆర్థికంగా వెనుకబడినటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇది ప్రభుత్వ లెక్కలు చెబుతుందన్నారు. దేశవ్యాప్తంగా దాదాపుగా నాలుగు కోట్ల మంది ఆధారపడి జీవిస్తున్నటు వంటి చేనేతకి బడ్జెట్లో కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించడం చేనేతకు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారానికి వస్తే సంవత్సరానికి 5,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఆనాడు వాగ్దానం చేశారన్నారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉండి ?2,900 కోటి రూపాయలు బడ్జెట్లో కేటాయిస్తే ఇది అన్యాయం మేము అధికారానికి వస్తే 5000 కోట్లు కేటాయిస్తామని చెప్పినటు వంటి బిజెపి ఈరోజు కేవలం 200 కోట్లు కేటాయిం చిందన్నారు. ప్రభుత్వంలో ఉన్నటు వంటి చేనేత ఉద్యోగస్తులకు కూడా సరిపోవు నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇంకా చేనేత కార్మికులకు ఒక రూపాయి కూడా లేకుండా ఉండటం అనేది చేనేతరంగాన్ని పూర్తిగా దివాలా చేయించి చేనేతకి మరణ శాసన రాయుడు తప్ప మరొకటి కాదన్నది స్పష్టంగా కనబడు తుందన్నారు ఇప్పటికైనా పరిశీలించి ఐదువేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు.

పోటా పోటీగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక టిఎన్‌సి కళాశాలలో ఆదివారం నిర్వహించనున్న వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం కళాశాలలోని విద్యార్థినులకు సంబంధిత అధ్యాపకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. ఇప్పటికే విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించడం జరిగిందని, విజేతలకు ఆదివారం నిర్వహించే వారి కోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేశారు. సంబంధిత క్రీడా నిర్వాహకులైన అధ్యాపకులు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 2
ఫిబ్రవరి 2025

ఉద్యమాల గడ్డపై ఎర్రజెండా పండుగ

నెల్లూరు నగరంలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 47 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఉత్సవాలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలి రోజు సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు పతాకావిష్కరణతో సభలు ప్రారంభమమయ్యాయి. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్ర నలుమూలలనుంచి 500మంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ నుంచి వచ్చిన బాధ్యులు అరుణ్‌కుమార్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం అగ్రనేతలు, ముఖ్య నాయకులు ఈ సభలో పాల్గొంటున్నారు.

ప్రతినిధులకు కార్డులు జారీ చేస్తున్న దృశ్యం

ప్రసంగిస్తున్న వి.శ్రీనివాసరావు

రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వచ్చిన జాతాలు

అరుణపతాకానికి అభివాదం చేస్తున్న ఎంఎ బేబి, బివి రాఘవులు, వివిఎస్ఆర్, గఫూర్, రామకృష్ణ

వేదికపై మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్

ప్రజాశక్తి పేపర్ చదువుతూ... బివి రాఘవులు, ఎంఎ బేబి మాటామంతి...

ఆహ్వానసంఘం కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు

విప్లవ గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్య మండలి కళాకారులు

మహాసభ వద్ద ఏర్పాటు బుక్‌స్టాల్

విశాఖ ఉక్కు జాతాను అందుకుంటున్న ఎంఎ బేబి

ఎంఎ బేబితో సిపిఐ రామకృష్ణ

కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతున్న వి శ్రీనివాసరావు

పోలవరం జాతాను అందుకుంటున్న బి వి రాఘవులు

అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సిహెచ్ నర్సింగరావు, తదితరులు

వి.శ్రీనివాసరావుకు రూ.లక్ష చెక్కు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కడప ఉక్కు జాతాను అందుకుంటున్న బి. వెంకట్

మహాసభకు హాజరైన ప్రతినిధుల్లో ఒక భాగం

స్థూపం వద్ద అరుణాంజలి ఘటిస్తున్న ప్రతినిధులు

రాజధాని జాతాను అందుకుంటున్న ఎం.ఎ.గఫూర్

విందు ఆరగిస్తున్న ఎంఎ బేబి, మధు, బివి రాఘవులు

మహాసభకు వస్తున్న మహిళా ప్రతినిధులు

జాతా అందుకుంటున్న పి.మధు

ఉపాధ్యాయులతో ఎంఇఒ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వం జిఒ నెంబర్ 117 ఉపసంహరణ పై బిజ్జంపల్లి పాఠశాల సముదాయ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం బిజ్జంపల్లి పాఠశాల సముదాయ చైర్మన్ నాయబ్ ఆధ్వర్యంలో జిఒ 117 ఉపసంహరణపై సముదా యంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సమీక్షకు ముఖ్య అతిథిగా ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడానికి పాఠశాలల సముదాయాలు పునర్వ్యవస్థీకరణ చేయడం జరుగుతుందని ముఖ్యంగా ఈ పునర్వ్యవస్థీకరణలో ఫౌండేషన్ పాఠశాలలు, బేసిక్ పాఠశాలలు, మోడల్ ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్స్ ఉంటాయని తెలిపారు. అనంతరం ఎంఇఒ తోట శ్రీనివాసులును సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

ఎంఎల్ఎ కాకర్లకు సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను శనివారం మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. గండిపాలెంలో పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయం నీటి విడుదలకు వచ్చిన సందర్భంగా మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ఎంపిపి దేవనపోయిన మధు, మండల టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జ్ నాదెండ్ల రాజా, వీరందరూ కలిసి పెద్ద గజమాలతో ఆయనను సత్కరించి కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు పోక మహేష్, పొద మాధవ, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, గంగవరపు పుల్లయ్య, ఆవుల అరుణ, జనసేన మండల అధ్యక్షులు రసూల్, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు సత్కారం

ప్రజాశక్తి-దగదర్తి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంఇఒగా ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంఇఒ మంద భాస్కర్‌ను సత్కరించారు. ఆత్మీయ సత్కారమునకు హాజరైన బోగోలు, కావలి, కొడవలూరు, దక్కిలి, నెల్లూరు రూరల్ మహాజన్ టీచర్స్ అసోసియేషన్ (ఎంటిఎ) గౌరవ సభ్యులు ఇదే సమావేశంలో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.రవిప్రసాద్, భూమన శ్రీశైల (ఎంటిఎ) శ్రీ రాధయ్య, ఎంపిపిఎస్ బోగోలు మెయిన్, జనరల్ సెక్రెటరీ శ్రీ రమణయ్య, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) జెడ్‌పిహెచ్ఎస్ బిట్రగుంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖా సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంటిఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేమూరు మస్తాన్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య మాదిగ, ఉపాధ్యక్షులు అక్కిలగుంట సుధాకర్ మాదిగ, మహిళా కార్యదర్శి కాకుమాని జ్యోతి, చెరుకూరు రమణయ్య మాదిగ, పందల భాస్కర్ పాల్గొన్నారు.

శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని ఆందోళన

ప్రజాశక్తి - ఉదయగిరి

జిల్లాలో వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో శాశ్వత పరిష్కారాలైన సీతారాంసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ వలసలు నివారణకు తక్షణ చర్యలు చేపట్టి శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని సీతారాం సాగర్ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో సీతారాంసాగర్ సాధన సమితి నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణ వలసలు నివారణ ఉపాధి చూపాలంటే అది ఒక్క సీతారాంసాగర్ తోనే సాధ్యమన్నారు. సీతారాంసాగర్ రిజర్వాయర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ఈ రెండు కూడా వెలగొండ ప్రాజెక్టులో అంతర్భాగం అన్నారు. ఈ రిజర్వాయర్‌లు గత 30యేళ్లకు పైబడి నిర్మాణాలు ప్రారంభమైన నాటికీ కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాంసాగర్ పూర్తి అయితే 8టిఎంసిల నీటితో 80వేల ఎకరాల భూమికి అందుతుందన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.850 కోట్ల నిధులు విడుదల చేసిన నేటికీ ఆ పనులు అసంపూర్తిగానే దర్శనం ఇస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు పాలకులు మారుతున్న వీటి పరిస్థితిని పట్టించుకున్న పాపాన పోలేదని, అవి ఎన్నికల వాగ్దానాలు మిగిలి పోయాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా మంత్రులు, ఎంఎల్ఎలు ప్రభుత్వ అధికారులు స్పందించి జరగబోయే బడ్జెట్లో ఈ రిజర్వాయర్లకు రూ.700 కోట్ల నిధులను కేటాయించి తాగు, సాగునీరు ఉద్యోగం వలసలు నివారణ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీతారాంసాగర్ సాధన సమితి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆందోళన చేపడుతున్న ప్రజలు

పాఠశాలల విలీనంపై నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జిఒ117 పేరుతో జరుగుతున్న పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆత్మకూరు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ-2 చలపతికి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విద్యాశాఖలో అమల్లో ఉన్న జిఒ117 రద్దు పేరుతో గ్రామ పంచాయతీకి ఒక ఆదర్శ పాఠశాల పేరుతో రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలను విలీనం చేసి మిగిలిన పాఠశాలలను 1, 2 తరగతులతో కొనసాగించాలని ప్రతిపాదనలు చేస్తూ ఉందన్నారు. దానివల్ల సామాజికంగా వెనుకబడిన పిల్లలు ఎంతో నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. పాఠశాల విలీనం వల్ల ఏర్పడే అవాంతరాలను పరిగణలోకి తీసుకొని విలీన ప్రక్రియను చేపట్టాలని కోరుతున్నామన్నారు.

లేఅవుట్లకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రొక్లెయిన్‌తో తొలగిస్తున్న దృశ్యం

లే అవుట్‌లకు ప్రభుత్వం అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బోగోలు మండలం మేజర్ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన సుమారు 10 అనుమతులు లేని లేఅవుట్‌లపై శనివారం మండల పరిషత్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బోగోలు మండలంలో నుడా అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్‌లు ఏర్పాటు చేశారని, ఫిర్యాదు రావడంతో లేఅవుట్‌లో నిర్మాణాలను అడ్డుకున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో లేఅవుట్ అనుమతులు పొంది, లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నయీమ్ తాజ్‌హసన్, బోగోలు పంచాయితీ కార్యదర్శి జహీర్, ఎస్ఐ బొజ్యానాయక్, కామాక్షయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి

రైతులు అభ్యుతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రసాదిని అయిన పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలను ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, కాలువల అధ్యక్షులు మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి, ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను విడుదల చేసి రూ.15 లక్షలతో కాలువ పూడికతీత పనులను పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి అంకితం చేశామన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎంఎల్ఎ పొన్నుబోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం శాలువా పూలమాలతో ఎంఎల్ఎను ఘనంగా సన్మానించారు. గ్రామంలోని మినీ గోకులాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించారు. మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.రియాజ్, బి.నరసింహులు, అడ్డుమల్లి వెంకటేశ్వర్లు, యువ నాయకులు సాయి, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, గిరిజన నాయకురాలు అరుణమ్మ, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు, ఎఇ చంద్రమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ఆవరణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆత్మకూరు సిఐ గంగాధర్ చర్యలు చేపట్టారు. శనివారం మున్సిపల్ బస్టాండ్ నూతనంగా నిర్మించినప్పటి నుండి బస్టాండ్ ఆవరణంలో అడ్డూఅదుపు లేకుండా ఆటోలు ఇతర వాహనాలు విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తూ ఆటు ఆర్‌టిసి బస్సులకు ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అది గుర్తించిన సిఐ గంగాధర్ ఆటో వాలాలతో మాట్లాడి బస్టాండ్ ఆవరణంలోని సులబ్ కాంప్లెక్స్ సమీపంలో పార్కింగ్ హద్దులు ఏర్పాటు చేసి హద్దుల్లోనే ఆటోలు, ఇతర వాహనాలు నిలపాలని తెలిపారు. .

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆల్ఇండియా వీవర్స్ ఫెడరేషన్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర కమిటీ మెంబర్ పముజుల హరి ఆధ్వర్యంలో శనివారం రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నెం సతీష్, ఉపాధ్యక్షులు మల్లికార్జునరావు, పులి గోపాల్, చేనేత కార్మిక సంఘం జిల్లా కోశాధికారి పప్పు నారాయణ, ఉపాధ్యక్షులు పందిరి అప్పారావు, కార్యవర్గ సభ్యులు పముజుల చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

పలుచోట్ల పంటలు పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని మనుబోలుపాడు పంచాయతీలో నెల్లూరు జిల్లా వ్యవసాయ వనరులు కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనాస్థానం, పొదలకూరు నుండి డాక్టర్ సురేఖ రాణి పాల్గొని గ్రామంలో సాగు చేస్తున్న మినుము, వరిపైర్ల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి గీతకుమారి, మండల వ్యవసాయాధికారి, అబ్దుల్ రహీం, విఎఎ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రైతులు సకాలంలో స్పందిస్తే తెగులును నివారించవచ్చు అని శాస్త్రవేత్త ప్రశాంతి అన్నారు. బోగోలు మండలం చెంచులక్ష్మిపురం, నాగలవరం గ్రామాల రైతులు వేరుశనగ, మినుము పంటలను శాస్త్రవేత్త ప్రశాంతి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి గీత, పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఎస్.విజయలక్ష్మి, అగ్రికల్చర్ తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ రెడ్డి ఆదర్శప్రాయం

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట ఎఎస్ఐ సుధాకర్ రెడ్డిని పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలని కావలి రూరల్ సిఐ పాపారావు పేర్కొన్నారు. ఎఎస్ఐ మోహన్ రావు, బిట్రగుంట ఎఎస్ఐ సుధాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిట్రగుంట ఎస్ఐ బోజ్య నాయక్, కావలి రూరల్ ఎస్ఐ తిరుమల్ రెడ్డి, దగదర్తి ఎస్ఐ జంపాని ప్రసాద్, అల్లూరు ఎస్ఐ కిషోర్ బాబు, హెడ్ కానిస్టేబుల్ జయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిలలో ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుష్టు వ్యాధి, హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పారామెడికల్ అధికారి ఎం.మోహన్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో లెప్రసీ నోడల్ పర్సన్ టివిఆర్‌వి ప్రసాద్, హెల్త్అసిస్టెంట్ అబ్దుల్ ఖాదర్, ఎంఎల్‌హెచ్‌పి అనూష, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

జి.చెరువుపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం అన్నితరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి ప్రగతి స్థాయికి తగ్గట్టుగా ఉండడంతో ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. అనంతరం పాఠశాలలో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న ఆడిటర్ కళ్యాణ్‌తో కలసి ఎంఇఒ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులు తదితర పనులను పరిశీలించి రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు సారధి, రత్తయ్య, జయశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్ సెల్యూట్ చేస్తున్న కృష్ణప్రసాద్

మహాసభలకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు నగరంలో శనివారం నుంచి జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్, ప్రముఖ న్యాయవాది శేషారెడ్డి మహాసభలకు తరలి వెళ్లారు. నెల్లూరు నగరంలోని అనిల్‌గార్డెన్ కామ్రేడ్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మహాసభలలో వారు పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన లాల్ సలాం స్థూపానికి రెడ్‌సెల్యూట్ చేశారు. అక్కడ సమావేశంలో పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని హసనాపురం పంచా యతీలో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పొందుతున్న వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలని, ఈరోజు 100శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించినటుల తెలిపారు. ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఏరియా కోఆర్డినేటర్ రత్నమ్మ, వెలుగు ఎపిఎం పి.సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతి కోసం నిధులు విడుదల..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వన్యకుల అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ వేగూరు శ్రీనివాసులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం మండలంలోని నరుకూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసులు నిధుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరే షన్ ద్వారా స్వయం ఉపాధి పొందేందు కోసం రాష్ట్ర ప్ర భుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం రుణ సహా యం నిమిత్తం 896.79 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిందని తెలిపారు. మండలం లోని పల్లె, పల్లెకాపు, వన్నెకాపు, వన్నెరెడ్డి, వన్యకులక్ష త్రియ, అగ్నికుల క్షత్రియ కులాలకు చెందిన వారు ఈ రుణాలు పొందేందుకు అర్హులని చెప్పారు.

వాహనాలు నిలిపే స్థలాలు..

ప్రజాశక్తి-నెల్లూరు:సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా మూడవ తేదీన జరిగే బహిరంగ సభకు వచ్చే వాహనాలకి విజ్ఞప్తి పక్కజిల్లా లు ప్రకాశం ,కడప, జిల్లాలోని కందుకూరు , కావలి ప్రాంతం విడవలూరు, కొడ వలూరు ,కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం ఇందుకూరు పేట, ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల నుండి వచ్చు వాహనాలు శెట్టిగుంట రోడ్డు సెంటర్ ,బర్మా సెల్ గుంట మైపాడు రోడ్డు చెక్ పోస్ట్, ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి. తాడిపర్తి, ఎల్లంటి ,ములు మూడి, జొన్నవాడ, పొట్టేపాలెం మీదుగా వచ్చే వాహనాలు సెంట్ జోన్స్ స్కూల్, పరమేశ్వర నగర్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలి. అదేవిధంగా ముత్తుకూరు ,టిపి గూడూరు ,వెంకటాచలం , గూడూరు మనుబోలు ,ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలో సర్వేపల్లి కాలువ గట్టు పక్కన పార్కింగ్ చేసుకొని ఆత్మకూరు బస్టాండ్ జరిగే ప్రదర్శనలో పాల్గొనాలి విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా రైల్లో వచ్చేవారు నెల్లూరు మెయిన్ స్టేషన్ లో దిగి సమీపంలో ఉన్న ఆత్మకూరు బస్టాండ్‌కి చేరుకోవాలి. ప్రదర్శన మధ్యాహ్నం మూడు గంటలకు ఆత్మకూరు బస్టాండు నుండి ప్రారంభం అవుతుంది.

నేర ప్రవృత్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-కోవూరు:నేర ప్రవృత్తిని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టే దిశగా ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరు లోని పోలీసు కార్యాల యంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు ఎస్‌పి కృష్ణ కాంత్ ఆదేశా లతో గ్రామాల్లో నేర ప్రవృత్తిని అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే పట్టణంలోని దుకాణాదారులు, దాతలు సహకరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పట్టణంలోని దుకాణదారులు. ప్రజలు సహకరించి ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వారి ఇంటి వద్ద కానీ, షాపు వద్ద కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అవి కూడా పోలీస్టేషన్ల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. ఇటు వలన నేర ప్రవృత్తిని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.

కలయిక-గ్రంథాలయం-అధ్యయన కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

"కలయిక విజ్ఞానకేంద్రం "గ్రంథాలయం-అధ్యయనకేంద్రం" "ను శనివారం కావలి ఆర్.డి.ఓ.ఎం.సన్నీవంశీకృష్ణ రిబ్బన్ కత్తిరించి , జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆయన వెంట ఆత్మీయ అతిథి హైదరాబాద్ విజ్ఞానదర్శని వ్యవస్థాపకులు టి. రమేష్ , ముఖ్యవక్తగా కావలి జేబీ కాలేజి చరిత్రవిభాగపు విశ్రాంత ప్రధాన అధిపతి డా.జె . కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా సభాకార్యక్రమంలో పాల్గొన్నారు.అతిథులంతా గ్రంథాలయంలోని పుస్తకాలను దర్శించి అత్యంత జ్ఞానాన్నిచ్చే పుస్తకాలు , మహాపు రుషుల జీవితచరిత్ర , సామాజిక చైతన్యం గల్గించే పుస్తకాలతో కలయిక విజ్ఞానకేంద్ర గ్రంథాలయం - అధ్యయనకేంద్రం లో సేకరించి ఉంచడంపై హర్షాన్ని వ్యక్తం చేశారు.సభాధ్యక్షత వహించిన కలయిక విజ్ఞానకేంద్ర కన్వీనర్ ఇలీంద్ర.లావణ్య మాట్లాడుతూ పుస్తకాలను చదవడం అంటే తనకు బాల్యం నుండి ఎంతో ఇష్టమని పుస్తకపఠనమే ఉత్తమ ఆలోచనలు తనలో కల్గించాయన్నారు.సమాజం కోసం ఏదో విధంగా మంచి చేయాలనే తపన కల్గించిందని, లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ, విజ్ఞాన దర్శని

మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి

వ్యవస్థాపకులు రమేష్ బృందంతో పరిచయం తనకు కావలిలో ఈ కలయిక విజ్ఞానకేంద్రం స్థాపించడా నికి ఎంతో స్ఫూర్తినిచ్చిం దన్నారు.విజ్ఞానకేంద్రం స్థాపనకు సంపూర్ణ సహకారం ఇచ్చిన కలయిక విజ్ఞానకేంద్ర సభ్యులం దరూ సర్వదా ఇలాంటి సహకారమందించి, కావలిలో విద్యాలయాల విద్యార్థులు, పురప్రజలు ,ముఖ్యంగా పోటీపరీక్షలలో పాల్గొనే యువతకు కలయిక విజ్ఞానకేంద్రం ఉపకరించేలా కలిసిపనిచేదా మన్నారు.విజ్ఞాన కేంద్రం బహుళవిధ ప్రాయోజిత కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా రూపొందించి , అమలుచేస్తామన్నారు. కావలి ఆర్డీఓ ఒకప్పుడు విద్యార్థులు , బాలలు, యువజనులు పుస్తక పఠనాసక్తులుగా ఉండేవారని , సాంకేతికత ఎంతపెరిగినా , పుస్తకం విజ్ఞానగని అని , ప్రతి ఇంట్లో పుస్తకాలను చదివేందుకు సమయం కేటాయించు కోవాలన్నారు. ప్రధానవక్త జె.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠ్యపుస్తకాలతో పాటున గురువుల బాటలోనే పయనిస్తుంటారని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం ., "బహు భాషల్లో మిర్రర్ రైటర్ " శ్రీ . దస్తగిరి భాషాకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి బాహు అవార్డులు వచ్చిన సందర్భంగా షేక్. దస్తగిరిబాషాని కలయిక విజ్ఞానకేంద్రం, కన్వీనర్ . జి . రాంప్రసాద్, గాయని ఉమాశర్మ , ఎస్.రామ చంద్రయ్య తదితర కలయిక విజ్ఞానకేంద్రం బాధ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నిరంతరం పేదల సంక్షేమం కోసమే చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.మండలంలోపి నాగ మాంబా పురం పంచాయతీ విలియమ్స్ పేటలో పేదల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి వారికి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమమే సుపరిపా లనగా జరగాలంటే ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ఒకరికే సాధ్యమని వెల్లడించారు. అవ్వ తాతల ఆనందం కోసమే 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్ను 4వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. చెప్పిన విధంగానే పేదలకు మూడు సిలిండర్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన ఆలోచన మేధస్సుతో మన రాష్ట్రం మరింత ముందుకు పోతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం తమ గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను వేరేచోటకు తరలించాలని మహిళలు అర్జీ రూపంలో ఆమెకి ఇవ్వగా అక్కడనుండి యార్డును మార్చడమా గ్రామంలోని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరీ గోడను నిర్మించడమా అనేది త్వరలోనే తెలియజేస్తానని వారితో సానుకూలంగా మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, ఎంపీడీవో శ్రీహరి, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు , అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తల హరికృష్ణ, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పండుగల పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఉదయం 5 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ నగేష్ కుమారి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతోనే గతంలో 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4వేలు చేసి సచివాలయ సిబ్బందితో కలిసి ఆమె ఊటుకూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు అందజేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు విచారించారు. వివిధ సమస్యలపై స్థానికులు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. వికలాంగులు సైతం మరొకరిపై ఆధారపడకుండా గౌవప్రదమైన జీవితం గడిపేందుకై గతంలో ఇస్తున్న మొత్తాన్ని రెట్టింపు చేసి 6 వేలు ఇస్తున్నామన్నారు సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అవాంతరాలు లేకుండా సచివాలయ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాలలో సమస్యలపై స్థానిక నాయకులు దృష్టి సారించి తమ వద్దకు తీసుకు వస్తున్నారన్నారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తనను సంప్రదిం చాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లౌడ్ కంప్యూటింగ్‌పై వర్క్‌షాపు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని గంగవరం గ్రామం లో ద్వితీయ సంవత్సరం సి. ఎస్. ఈ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాపు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ కుమార్ తెలియజేశారు.ఈ వర్క్ షాపు ఏపీ ఎస్ ఎస్ డి సి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించామని కళాశాల సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ వి.గాయత్రి తెలియజేశారు.

ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు క్లౌడ్ కంప్యూటర్ మోడల్స్ సెక్యూరిటీ, ప్రైవసీ రియల్ టైం ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించామని తెలియజేశారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా సిహెచ్ గోపిరాజు, సమన్వయ కర్తలుగా బి. పూజిత, వై.వెంకట్, రమేష్ వ్యవహరించారు.

వికలాంగ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా పారా స్పోర్ట్స్ అధ్యక్షులు, టీసీ మాల్యాద్రి జిల్లా సి.ఆర్.సి. అధ్యక్షులు, రామాంజనేయులు ఆధ్వర్యంలో గుంటూరు లో జరిగే, క్రీడాపోటీలకు నెల్లూరు నుండి ప్రత్యేక బస్సు లో గుంటూరు బయలు దేరిన 35మంది క్రీడాకారులకు కావలి ట్రంక్ రోడ్డులో ఆర్‌డిఓ కార్యాలయం వద్ద కాసేపు అపి వారికీ..హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందించి, వారికి ధైర్యాన్ని నింపి,స్టేట్ కప్ మన ఎస్.పి. ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా గెలవాలని మనస్ఫూర్తిగా అందరిని ఆశీర్వదించి పంపారు.కార్యక్రమంలో మాల్యాద్రి నాయుడు, రామాంజనేయులు, సయ్యద్. ఘనీబాషా, షేక్. ఖాదర్ బాషా, మొగల్. సిరాజ్, రత్నమ్మ ఎం.వీ.ఎన్. ప్రసాద్ రావు,కటారి. యాదగిరి, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కోవూరు

పట్టణ పరిధిలోని పాటు రోడ్లో ఉన్న రత్నం స్కూల్లో శ్రీకృష్ణ ధ్యాన యోగ భారతి గురువులు సురేష్ మాస్టర్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం ఐదున్నర గంటలకు యోగ సాధన చేస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ అందరితో మమేకమై యోగాలో క్రమశిక్షణతో నెల రోజులు క్రమం తప్పకుండా క్లాసులకు వచ్చిన మురళి, రాజా ను సత్కరించారు. శనివారం బహుమతి ప్రదానం చేశారు. యోగయోగ సాధనలోని వివిధ ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులు, ధ్యానం గురించి వివరంగా చెప్పారు.ఈ సందర్భంగా యోగా గురువు సురేష్ మాట్లాడుతూ యోగానికి సంబంధించిన ఆధ్యాత్మిక, శారీరక, మానసిక లాభాలను వివరించారు. పతి ఒక్కరూ ఒక గంట పాటు యోగా చేస్తూ ఉన్నందున ఎటువంటి రోగాలు దరి చేరని అన్నారు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం మెయిన్ రోడ్‌లోని భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు సెంటర్‌లో కావలి పట్టణ ఎం ఆర్.పి.ఎస్.సీనియర్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన హైదరాబాద్లో జరుగు లక్ష డప్పులు - వెయ్యి గొంతులు అతిపెద్ద సాంస్కృతికఉద్యమానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ఎం ఆర్ పి ఎస్ శ్రేణులు డప్పు వాయిద్యాలతో వారి ఆనందాన్ని చాటు కున్నారు. కార్యక్ర మంలో విశిష్ట అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కావలి ఇన్‌ఛార్జ్ గోచి పాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఎస్. పి.జిల్లా అధ్యక్షులు పందిటీఅంబేద్కర్ మాదిగ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

లక్షల డబ్బులు వేల గొంతుల ప్రదర్శనను జయప్రదం చేయండి అంటూ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ శనివారం మాదిగల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాద్ లో జరుగు గొప్ప సామాజిక సాంస్కృతిక కార్యక్రమం లక్షల డప్పుల వేల గొంతులు సభను జయప్రదం చేయుటకు కోవూరు నియోజకవర్గ సన్నాహక డప్పు ప్రదర్శన కార్యక్రమం దర్శిగుంట శేషయ్య మాదిగ అధ్యక్షతన ఈకార్యక్రమానికి గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడారు.

పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు

స్థానిక శాఖ గ్రంథాలయంలో ప్రతి నెలా మొదటి శనివారం జరిగే స్వచ్ఛ గ్రంథాలయంలో పరిశుభ్రం చేయుట నిర్వహించారని గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో బూజు దులిపి పుస్తకాలను, ర్యాకులు శుభ్రపరిచి పుస్తకాలను క్రమ పద్ధతులు అమర్చటం జరిగిందని తెలిపారు.

అమరవీరులకు సంతాప సూచికంగా నివాళి అర్పిస్తున్న సిపిఎం నేతలు

'సింహపురి' స్వాగతం పలుకుతోంది..!

ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ మాదాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు ఎన్నో ప్రజా ఉద్యమాలకు, పోరాటాలకు పురిటిగడ్డ అని సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టరు మాదాల వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలో జరిగిన అనేక కార్మిక, కర్షక పోరాటాలు, సామాజిక ఉద్యమాలు వీటన్నింటికీ నాయకత్వం వహించిన నాయకుల చరిత్రను వివరించారు.జిల్లాలో జరిగిన భూ పోరాటంలో 10 వేల మందితో నిర్వహించి కమ్యూనిస్టు ఉద్యమానికి అప్పటి నాయకులు శ్రీకారం చుట్టారన్నారు. ఈ పోరాటంలో యల్లాయపాళెంలో గాలంకి తిరుపాలు, దామరమడుగులో పాటూరు అంకులయ్య, పెనుబల్లిలో షేక్ మస్తాన్ అమరులైన ఘటనలు వివరించారు. ఈ సమయంలో 1100 యందికి పైగా కార్యకర్తలను, నాయకులు పోలీసులు అరెస్టు చేసి జైళ్లకు పంపించారన్నారు. 1990 లో సీతారాం సాగర్ ప్రాజెక్టు, కృష్ణ పట్నం పోర్టు ఏర్పాటు, ప్రభుత్వ రంగంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటు డిమాండ్లతో జిల్లా సమగ్ర అభివద్ధికి జక్కావెంకయ్య వెంకయ్య నేతత్వంలో చేపట్టిన పాదయాత్ర తీరును వివరించారు. అదే విధంగా వెంకటేశ్వరపురం నుంచి బుజ బుజ నెల్లూరు వరకు పదివేల మందితో మానవహారం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అక్షరాస్యత ఉద్యమాన్ని జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ లాంటి ప్రజా సంఘాలతో సిపిఎం బాసటగా ఉండి నడిపించిందన్నారు. అందులోంచి పుట్టుకొచ్చిన సారా వ్యతిరేక ఉద్యమానికి ఈ జిల్లాలో నాయకత్వం వహించి, రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుపు తీసుకోవడానికి కీలకమైన కషి మార్క్సిస్ట్ పార్టీ చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సాధికారికతకు బాటలు వేసిన పొదుపు ఉద్యమం సైతం ఈ జిల్లాలోనే ప్రారంభమైందని, దీనిని నిర్మాణాత్మకంగా నడపడంలో పార్టీ కషి కీలకభూమిక పోషించిందన్నారు. జిల్లాఓసిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాల ప్రాముఖ్యతను వివరించారు.

మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వర్లు

రాష్ట్రాభివృద్ధికి నిధులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో రాష్ట్రాభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ఇచ్చిన రుణం గురించి గొప్పగా చెప్పిందిని, కడప స్టీల్ పరిశ్రమ , కృష్ణపట్నం పోర్టు అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు నిధులు కేటాయించడం వంటివి అంశాలు ఏమీ లేవన్నారు.కాంట్రాక్టులకు కట్టబెట్టేందుకు, వారికి బిల్లులు కేటాయించేందుకు తదితర అంశాలకు తప్ప రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక్క పైసా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదని, రాష్ట్రానికి సున్నా చుట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కేంద్రం స్థితిని చూసి దిగులుతో తలదించుకుంటారా లేక ఢిల్లీకి వెళ్లిపోరాడి సాధించుకొస్తారా అన్నది వేచి చూడాలన్నారు.కేంద్రం రాష్ట్రాల పట్ల చూపిస్తున్న వివక్షత పట్ల సిపిఎం పోరాటం చేస్తుందన్నారు.



ఐక్యంగా వామపక్షాలు పయనం

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ వ్యాప్తంగా సైద్ధాంతిక విభేదాలు ఎన్ని ఉన్నా వామపక్షాలు కలసికట్టుగా పోరాటాలు నిర్వహిస్తున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అన్నారు. నగరంలోని అనిల్ గార్డెన్స్, సీతారాం ఏచూరి ప్రాంగణంలో నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల మొదటి రోజు కార్యక్రమాలకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాఉద్యమాలను ప్రజా సంఘాలు కలిసి దేశ వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేస్తున్నాయన్నారు.రాష్ట్రంలో వామపక్ష ఉద్యమాలు ఐక్యంగా ముందుకు సాగాలని ప్రజలు సైతం అభిప్రాయపడుతున్నారన్నారు .ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం , ప్రతిపక్షం రెండూ కేంద్ర ప్రభుత్వంతో జతకట్టి పయనిస్తున్నాయన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, ఉభయ గోదావరి జిల్లాలో సిపిఎం పార్టీ ఉద్యమాలకు , నిర్మాణానికి కీలక పాత్ర పోషించిన ఆర్ఎస్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బట్టాచార్య, బాలకృష్ణన్, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు శంకరయ్య ఇలా అనేక మంది ప్రముఖుల మృతికి సంతాపం తీర్మానం చేసి రెండు నిమిషాలపాటు మౌనం వహించారు.

మాట్లాడుతున్న ఎంఎ. గఫూర్

కార్పొరేట్ శక్తుల కేంద్ర బడ్జెట్

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న బివి రాఘవులు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, అదే సమయంలో రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి వారి మిత్రులకు లాభం చేకూరే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. నగరంలో జరుగుతోన్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలకు ఆయన హాజరయ్యారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో 3వ తేదీన ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అక్కడ మధ్యతరగతి ప్రజలను ప్రభావితం చేసే విధమైన కొన్ని ట్రిక్కులను ఈ బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అదే విధంగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని, అక్కడ ఓటర్లను ఆకర్షించేందుకు కొన్ని పథకాలు ప్రకటించారన్నారు. ఇవి తప్ప ప్రజలకు ఉపయోగపడేవిధంగా , ఆర్థిక వ్యవస్థను తిరిగి పునర్జీవింపచేసేందుకు పనికివచ్చే అంశాలు ఏమీ లేవన్నారు. ఎకనామక్ సర్వేలో ఆర్థిక వ్యవస్థ పెరుగుదల ఆగిపోయిందని స్పష్టంగా చెప్పారన్నారు. 6.4 శాతం మాత్రమే ఉందని ఎకనామిక్ సర్వే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం 6.3 నుంచి 6.8 మధ్యలో ఉంటుందని చెప్పారని తెలిపారు. దీనిని బట్టి ఆర్థిక వ్యవస్థ కుంటుబ డిపోయిందని, దీనిని అధిగమించాలంటే బడ్జెట్‌లో ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా భారీ స్థాయిలో పథకాలు ప్రవేశపెడితే తప్ప సాధ్యం కాదన్నారు.అటువంటి పథకాలు ఊసే ఈ బడ్జెట్‌లో లేవన్నారు. మంచి మంచి మాటలు చెప్పారే తప్ప వాటికి అవసరమైన నిధులు కేటాయింపు మాత్రం చేయలేదని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీని , స్కిల్ డెవలప్‌మెంట్స్ ను ముందుకు తీసుకొస్తాం, ఆధునిక విద్యను అభివృద్ధి చేస్తాం అంటూ మాటలు చెప్పారేతప్ప అందుకు సంబంధించిన చేతలు మాత్రం లేవన్నారు.

రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

మాట్లాడుతున్న రామకృష్ణ

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నగరంలో నిర్వహిస్తున్న సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. నగరంలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మహాసభల్లో ప్రతినిధులు జరిపే చర్చలు రాబోవు కాలంలో ఏపి భవిష్యత్తుకు ఉపయోగపడాలన్నారు. రాబోవు రోజుల్లో వామపక్ష ప్రజాతంత్రలౌకిక శక్తుల ఐక్యతకు, మరిన్ని పోరాటాలకు సమాయత్తం కావడానికి, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలు చేసేందుకు ఈ మహాసభ చేసే తీర్మానాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దారుణంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో మౌళిక అంశాల గురించి ప్రస్తావించలేదన్నారు. దేశ వ్యాప్తంగా రైతాంగం తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర కోసం పెద్దఎత్తున పోరాటం జరుగుతుంటే దానిపై ఒక్క మాటకూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. దేశంలోని వ్యవసాయ కూలీలకు సంబంధించి, సామాన్య మధ్యతరగతి ప్రజల స్థితిగతుల గురించి ప్రస్తావించలేదన్నారు.

సనాతన ధర్మం అంటే ఏమిటి..?

ప్రజాశక్తి -నెల్లూరు

సింహపురి పుస్తక మహోత్సవంలో 5వ రోజున "ఆరుద్ర సాహిత్య వేదిక" పై "ఏది సనాతన ధర్మం?", "సనాతన ధర్మం అంటే ఏమిటి?" అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు తెలకపల్లి రవి, మాజీ ఎంఎల్‌సి, ప్రజాశక్తి సంపాదకులు ఎం.వి.ఎస్ శర్మ ఈ రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కన్వీనర్ కె.లక్ష్మ య్య ఈ సభకు అధ్యక్షత వహించారు. సర్వోదయ కళాశాల మాజీ ప్రిన్సిపల్ సాహిత్య పరిశోధకులు డాక్టర్ కాళిదాసు పురుషోత్తం ఈ పుస్తకాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ మతాన్నీ దేశాన్నీ కలిపే రాజకీయాలు నేడు దేశంలో నడుస్తున్నాయనీ దీనివల్ల దేశ ఐక్యతకు భంగం వాటిల్లే పరిస్థితులు పొడచూపుతున్నాయని అన్నారు. సనాతన ధర్మాన్ని నిలదీయడం అంటే దేశాన్ని ఐక్యంగా నిలిపే పోరాటమే అని తెలిపారు. సమాజ శ్రేయస్సే అత్యంత ప్రధాన లక్ష్యంగా ద్వేష రహితంగా అతి ప్రాచీన సమాజంలో ప్రజలు పాటించిన ధర్మం అసలైన సనాతన ధర్మం అనీ, మతం పేరిట మనువాద ధర్మాన్ని ముందుకు తెచ్చి కులాల పేరుతో చీలికలు పెంచే దుర్మార్గాన్ని నేడు సనాతన ధర్మంగా ప్రచారం చేస్తున్నారన్నారు. మరో వక్త తెలకపల్లి రవి మాట్లాడుతూ ప్రశ్నించడాన్ని, భిన్నాభిప్రాయం వ్యక్తం చేయడాన్ని సహించలేని అసహనాన్ని సనాతనం పేరుతో నేడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీని వల్ల దేశానికి చాలా పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. రాజ్యాంగమే మన దేశ ధర్మమని, దాని ప్రకారం నడుచుకోవడం, దాని సూత్రాలను అనుసరించి పాలించడమే నేటి కర్తవ్యం అని అన్నారు.

మాట్లాడుతున్న తెలకపల్లి రవి